


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com



## నిజామాబాద్ కామారెడ్డి

మంగళవారం 14 అక్టోబర్ 2025 5 పేజీలు


## ధాన్యం సేకరణలో అక్రమాలకు తావిస్తే

# క్రిమినల్ కేసులు

### - రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా సజావుగా కొనుగోళ్ళు

### - కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి వెల్లడి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:**
ప్రస్తుత వానాకాలం సీజన్ లో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించే విషయంలో అక్రమాలకు తావిస్తే క్రిమినల్ కేసులు పెడతామని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి హెచ్చరించారు. ఏ దశలోనూ రైతులకు ఇబ్బందులు ఏర్పడకుండా సాఫీగా ధాన్యం సేకరణ ప్రక్రియ కొనసాగేలా సమగ్ర ప్రణాళికతో ముందుకెళ్లాలని సంబంధిత అధికారులకు సూచించారు. వానాకాలం పంట ధాన్యం కొనుగోళ్ళకు సంబంధించి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి సోమవారం వీడియో కాన్ఫరెన్సు ద్వారా సబ్ కలెక్టర్లు, ఆర్డీఓ, తహసిల్దార్లు, సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పంట విక్రయం విషయంలో రైతులు ఇబ్బందులకు గురికాకుండా, పారదర్శకంగా ధాన్యం సేకరణ జరగాలన్నారు. అధికారులు, సిబ్బంది తప్పిదాల వల్ల ఎక్కడైనా రైతులు ఆందోళనలకు దిగితే, సంబంధిత అధికారులనే బాధ్యులుగా పరిగణిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. ధాన్యం సేకరణ ప్రక్రియలో తహసిల్దార్లు క్రియాశీలక పాత్ర పోషిస్తూ, బాధ్యతాయుతంగా పని చేయాలన్నారు. అన్ని శాఖలతో (మిగతా 2లో)






## పోలీస్ శిక్షణ సెంటర్‌ను

# పర్యవేక్షించిన పోలీస్ కమిషనర్

### - శిక్షణార్థులకు సౌకర్యాలు మెరుగుపరచాలని ఆదేశాలు

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**
ఎడపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని జానకంపేట వద్ద గల పోలీసు శిక్షణ కేంద్రమును నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ రాబోయే శిక్షణార్థులకు అనుకూలంగా ఉండే విధంగా అవసరమైన సౌకర్యాలు, వసతులు అందు బాటులో ఉండాలని ఆయన ఆదేశించారు. పోలీస్ శిక్షణ సెంటర్ అనేది భవిష్యత్ పోలీస్ అధికారుల పాత్రను తీర్చిదిద్దే కేంద్రం. ఇక్కడ శిక్షణ పొందేవారికి శారీరక, మానసిక అభివృద్ధి జరిగేలా వాతావరణం ఉండాలి. తగిన వసతులు , శిక్షణా పరికరాలు,శిక్షకులు అందు బాటులో ఉండేలా చూడాలి” అని పేర్కొన్నారు. సెంటర్‌లో వసతులు , ట్రైనింగ్ సెంటర్ గదులు , వంటశాల , నీటి సరఫరా , శౌచాలయాలు , ఇండోర్ తం`గతి గదులు , అవుట్ డోర్ పరేడ్ గ్రౌండ్, ఫైరింగ్ రేంజ్ తదితర అంశాలను పరిశీలించిన ఆయన , తక్షణమే కొంతమేర మెరుగుదలలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా బోధన్ ఏసిపి శ్రీనివాస్ , బోధన్ రూరల్ సి.ఐ విజయ్ బాబు , ఎడపల్లి ఎస్సై ఎమ్.రమ ట్రైనింగ్ సెంటర్ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.



## బీబీపేట్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ

**సూర్య బీబీపేట**
బీబీపేట్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర మరియు ఏ ఎస్పి చైతన్య రెడ్డి సోమవారం నాడు బీబీపేట పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్షన్‌లో భాగంగా సందర్శించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలు, రికార్డులు, పోలీసుల పనితీరు నేరనియంత్రణ పై చర్యలు పరిశీలించి. సంతృప్తిని వ్యక్తపరిచారు. పోలీస్ స్టేషన్ సిబ్బంది యొక్క విధి విధానాలను తెలుసుకొని విధులను క్రమశిక్షణతో వీధినిబద్ధతతో చేయాలని తెలిపినారు. సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీబీపేట ఎస్సై ప్రభాకర్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను

# త్వరగా పరిష్కరించాలి

### - జిల్లా అదనపు కలెక్టర్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**
ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వచ్చిన దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ చందర్ నాయక్ అన్నారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం ద్వారా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి తమ సమస్యల జిల్లా అదనపు కలెక్టర్ చందర్ నాయక్ వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..ప్రజలు తమ సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మకంతో ప్రజావాణి కార్యక్రమానికి వచ్చేసి అందజేసిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హతల మేరకు వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో పరిష్కారం కోసం వచ్చేసిన ప్రజల నుండి మొత్తం 90 దరఖాస్తులు (మిగతా 2లో)



## రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డిని పరామర్శించిన మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:**
నగరంలోని కంటేశ్వర్ బైపాస్ లో గల అశోక టౌన్ షిప్‌లోని ఎమ్మెల్యే నివాసం లో నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ శాసన సభ్యులు డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి ని మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి సోమవారం పరామర్శించారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ శాసన సభ్యులు డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి మాతృమూర్తి రేకులపల్లి లక్ష్మీ నర్సమ్మ గత నెల 29న మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి భూపతి రెడ్డిని, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. భూపతి రెడ్డి మాతృమూర్తికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఆయన వెంట సీనియర్ నాయకులు ఉన్నారు.



# ధాన్యం సేకరణలో అక్రమాలకు తావిస్తే క్రిమినల్ కేసులు

**(మొదటి పేజీ తరువాయి)**

పరస్పర సమన్వయం పెంపొందించుకుని వరి ధాన్యం కొనుగోళ్ళు సజావుగా జరిగేలా కృషి చేయాలని ఆదేశించారు. ప్రతి కొనుగోలు కేంద్రానికి తప్పనిసరిగా అనువైన ప్రదేశాన్ని ఎంపిక చేస్తూ, ఆ కేంద్రంలోనే ధాన్యం కోనుగోలు ప్రక్రియ జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి కేంద్రంలోనూ తాగునీరు, తగిన నీడ వంటి కనీస వసతులు అందుబాటులో ఉండాలని, నాణ్యతా ప్రమాణాలకు లోబడి ధాన్యం తీసుకువచ్చే రైతులకు ప్రభుత్వం ప్రకటించిన మేరకు పూర్తి స్థాయిలో మద్దతు ధర అందేలా చూడాల్సిన గురుతర బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఎఫ్.ఏ.క్యూ ప్రమాణాలకు లోబడి బాగా ఆరబెట్టి, శుభ్రపర్చిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా క్షేత్ర స్థాయిలో రైతులను చైతన్యపరచాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. పచ్చి ధాన్యం కోయకుండా రైతులను, హార్వేస్టర్ల యజమానులకు అవగాహన కల్పించాలన్నారు. ధాన్యం రవాణాకు సరిపడా సంఖ్యలో వాహనాలను సమకూర్చుకోవాలని, ధాన్యం ఎగుమతులు, దిగుమతులు వెంటదివెంట జరిగేలా అవసరమైన సంఖ్యలో హమాలీలు ఏర్పాటు చేసుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిలువ చేసేందుకు తగిన ప్రదేశాలను గుర్తించాలని సూచించారు. అకాల వర్షాలకు ధాన్యం తడిసిపోకుండా కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లు, గన్నీ బ్యాగులు అందుబాటులో ఉంచాలని, బాగా ఆరబెట్టిన, శుభ్రపర్చిన ధాన్యం మిల్లులకు పంపాలని అన్నారు. తూకం యంత్రాలు, గ్రెయిన్ క్యాలిపర్స్, తేమ కొలిచే యంత్రాలు వంటివి సరిపడా అందుబాటులో ఉండాలన్నారు. క్రాప్ బుకింగ్, ధాన్యం సేకరణ వివరాలను వెంటదివెంట నమోదు చేస్తూ, రిజిస్టర్లను జాగ్రత్తగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. సేకరించిన ధాన్యాన్ని ఏ మిల్లుకు తరలించాలనేది జిల్లా యంత్రాంగం నిర్ణయిస్తుందని, ట్రక్ షీట్లలో అవకతవకలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణకు అవసరమైన గన్నీ బ్యాగులను అన్ని కేంద్రాలకు సమకూరుస్తున్నామని, అయితే గన్నీ బస్తాల పంపిణీ ఇష్టారీతిన కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. ఎఫ్.ఏ.క్యూ ప్రమాణాలకు లోబడి ధాన్యం తరలించిన రైతుల నుండి సేకరించిన ధాన్యాన్ని వెంటదివెంట రైస్ మిల్లులకు తరలించేలా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోళ్లకు జిల్లా యంత్రాంగం తరపున అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందిస్తామని, ఏ చిన్న ఇబ్బందికి సైతం తావులేకుండా ధాన్యం సేకరణ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని, క్షేత్ర స్థాయిలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలన్నారు. వీడియో కాన్ఫరెన్సులో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియ, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావి, ఆర్డీఓ రాజేంద్ర కుమార్, డీఆర్డీఓ సాయగౌడ్, డీఎస్ఓ అరవింద్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీ.ఎం శ్రీకాంత్ రెడ్డి, డీసీఓ శ్రీనివాస, జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు, జిల్లా రవాణా శాఖ అధికారి ఉమామహేశ్వర్ రావు, మార్కెటింగ్ శాఖ ఏ.డీ గంగవ్వ, అన్ని మండలాల తహసిల్దార్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలనిసిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ డిమాండ్

**సూర్య ఇందూర్**

తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు )నిజామాబాద్ జిల్లా 7 మహాసభ సిఐటియు కార్యాలయంలో జరిగింది. ఈ మహాసభకు సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు భూపాల్9 హాజరయ్యారు. సిఐటియు జిల్లా నాయకులు షాదుల్లా అధ్యక్షతన జరిగిన ఈ మహాసభకు జిల్లాలోని ఏఎన్ఎంలు, ఫార్మసిస్టులు, ల్యాబ్టెక్నిషన్ లు ఆరోగ్య మిత్రాలు, 104 ఉద్యోగులు తదితర రంగాల నుండి పాల్గొన్నారు ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు రాష్ట్ర అధ్యక్షులు భూపాల్ మాట్లాడుతూ మెడికల్ డిపార్ట్మెంట్లోని కాంట్రాక్టర్ సోర్సింగ్ ఎంప్లాయిస్ అందరికి వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని ఏఎన్ఎంల పని భారం తగ్గించాలని,1930 ఏ ఎన్ ఎం పోస్టులు , 2300 నర్సింగ్ ఆఫీసర్స్, 1284 ఎల్ టి, 735 ఫార్మసిస్ట్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ కోసం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనాలు




చెల్లించాలని కోరారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడం లో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఆరోగ్య శ్రీ మిత్రల వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. 104 ఉద్యోగుల ఒదరికీ జీతాలు ఇవ్వాలని, స్వంత జిల్లాలో నియమించాలని కోరారు. వైద్య ఆరోగ్య రంగానికి బలమైన ఆయువు పట్టుగా ఉండి క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ఏ.ఎన్.ఎంలు రెండు దశాబ్దాలుగా కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న నేటికీ రెగ్యులర్ కాకపోవడం అత్యంత దుర్మార్గమని అన్నారు, ఏఎన్ఎంలు ఏకకాలంలో 36 రకాల రికార్డులు ఆన్ లైన్ లో,ఆఫ్ లైన్ లో నమోదు చేస్తున్నారని,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైద్య ఆరోగ్య పథకాలను సమర్ధవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్తున్నారని అన్నారు, గత 23 సంవత్సరాలుగా పనిచేస్తున్న ఏఎన్ఎంలకు 8,9,10 పి.ఆర్.సి ల ప్రకారం బేసిక్ పై ఇచ్చారు, కానీ ప్రస్తుతం తెలంగాణలో తొలి పిఆర్సి బేసిక్ పే ఇవ్వకుండా 30% వేతనాలు పెంచడం వలన ఏఎన్ఎంలు ప్రతినెలా 5 వేల రూపాయలు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు,ప్రభుత్వం వెంటనే బేసిక్ పై ప్రకారం వేతనాలు పెంచి ఇవ్వాలని అన్నారు,రెండవ ఏఎన్ఎంలు,ఈ.సీ ఎ.ఎన్.ఎంలు,అర్బన్ హెల్త్ సెంటర్స్ ఏఎన్ఎంలు గత 23 సంవత్సరాలుగా పనిచేస్తున్న కనీస వేతనాలు ఇవ్వకుండ, రెగ్యులర్ చేయకుండ ప్రభుత్వం మోసం చేస్తుందని అన్నారు, ప్రభుత్వం వెంటనే వీరందరిని ఎలాంటి షరతులు లేకుండ యధావిధిగా రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సమస్యలను పరిష్కారం చేయకుంటే భవిష్యత్తులో పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్ మురళి సావిత్రి ధనలక్ష్మి రాము గౌడ్ జీవన్ రెడ్డి టి రమేష్ సురేష్ ప్రసాద్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు కళాజాత బృందంచే అవగాహన కార్యక్రమం

**సూర్య కమ్మర్ పల్లి**

కమ్మర్ పల్లి మండలంలోని హాసాకొత్తూర్ గ్రామంలో రాత్రి,కల్తీ కల్లు వద్దు జీవితం ముద్దు, రోడ్డు ప్రమాదాలు,మూడ నమ్మకాలు, సామాజిక రుగ్మతల నిర్మూలన,సోషల్ మీడియా ద్వారా మోసాలు,ఆన్లైన్ బ్యాంకింగ్ మోసాలు తదితర. అంశాలపై పోలీసు కళా బృందం ఆధ్వర్యంలో కళాజాత ప్రదర్శనతో అవగాహన కార్యక్రమాన్ని రెండు రోజుల క్రితం చాలా చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించారు.పోలీసు కళాజాత బృందంచే నిర్వహించిన ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజల నుంచి మంచి అనూహ్య స్పందన లభించింది. కమ్మర్ పల్లి ఎస్ఐ జి.అనిల్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు.నిజామాబాద్ జిల్లా పోలీసు కమిషనర్ పి.సాయి చైతన్య ఆదేశాల మేరకు పోలీసు కలజాత బృందంచే అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ అనిల్ రెడ్డి తెలిపారు.రోడ్డు పై ప్రయాణించే టప్పుడు హెల్మెట్ కచ్చితంగా ధరించాలని,రోడ్డు భద్రత



నియమాలు తప్పని సరిగా పాటించాలని సూచించారు.మహిళల రక్షణ కోసం ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్ డయల్ 100 కు ఫోన్ చేయాలని,మొబైల్ పోయిన,దొంగిలించిన సిఈఐఆర్(central equipment identity register ) పోర్టల్ ద్వారా మళ్లి మొబైల్ తిరిగి పొందవచ్చని తెలిపారు. మంత్ర,తంత్రాలు వంటి మూడ నమ్మకాలను నమ్మవద్దని అన్నారు.కల్తీకల్లు ప్రాణాంతకమని,కల్తీకల్లు సేవించకూడదని లో,ప్రతి గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని,ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని అన్నారు.సైబర్ మోసాల నుండి రక్షణ కోసం ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని,ఏదైనా మోసానికి గురైతే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కు ఫోన్ చేయాలని తెలిపారు.గల్ఫ్ దేశాలకు వెళ్ళేవారు అప్రమత్తంగా ఉండాలని, లైసెన్స్ లేని నకిలీ ఏజెంట్లు నిరుద్యోగులను మోసం చేస్తున్న నేపథ్యంలో ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని తెలిపారు.మత్తు పదార్థాలు జీవితాలని నాశనం చేస్తాయని,మాదక ద్రవ్యాల వినియోగం చాలా నేరమని,చట్టపరమైన శిక్షకు లోనవుతారని,యువత మాదక ద్రవ్యాల నుంచి దూరంగా ఉండాలని సూచించారు.ప్రజలందరూ శాంతి యుతంగా కలసి మెలిసి కుల వివక్ష లేకుండా ఉండాలని,నేటి సమాజంలో జరుగుతున్న నేరాలు,చట్టాల పై పోలీసు కళాజాత బృందం ప్రదర్శన ద్వారా అవగాహన కల్పించినట్లు ఎస్ఐ జి.అనిల్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,పోలీసు కళాజత బృందం సభ్యులు,పోలీసు సిబ్బంది గ్రామంలోని విజేత యువజన కళా సంఘ సభ్యులు, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

**(మొదటి పేజీ తరువాయి)**

తీసుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో వార్తసింహారెడ్డి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రవితేజ, కలెక్టరేట్ ఏవో, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసి చిన్నారుల ప్రాణాలను కాపాడుదాం

**- ప్రతి రక్తదాతకు హెల్మెట్**

**- జీడిమెట్ల పోలీస్ స్టేషన్లో మెగా రక్తదాన శిబిరం**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి....**

తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు కావలసిన రక్త నిల్వలు లేకపోవడంతో ప్రాణాలను అరచేత పట్టుకుని జీవిస్తున్నారని వారి ప్రాణాలను కాపాడాలనే ఉద్దేశంతో జీడిమెట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ గడ్డం మల్లేష్ సహకారంతో మెగా రక్తదాన శిబిరాన్ని ఈ నెల 18వ తేదీ శనివారం రోజున జీడిమెట్ల పోలీస్ స్టేషన్ ఉదయం 10 గంటల నుండి ఈ శిబిరం ప్రారంభమవుతుందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు,కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్ విజ్ఞప్తి చేశాను.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తదానం చేస్తున్న ప్రతి రక్తదాతకు హెల్మెట్ ను దాతల సహకారంతో అందజేయడం జరుగుతుందని అన్నారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది చిన్నారులు తలసేమియా వ్యాధితో బాధపడుతున్నారని వారి ప్రాణాలను కాపాడాలంటే ప్రతి 15 రోజులకు ఒక యూనిట్ రక్తం వారి జీవితాంతం అవసరం ఉంటుందని దానికోసమే ఈ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామని, దీనికి సహకరిస్తున్న గడ్డం మల్లేష్ కు,పోలీస్ శాఖకు,దాతలకు కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ సమావేశంలో కామారెడ్డి రక్తదాతల సమూహ గౌరవ అధ్యక్షులు డాక్టర్ వేదప్రకాష్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ పుట్ల అనిల్ కుమార్,ఉపాధ్యక్షులు ఎర్రం చంద్రశేఖర్,గంప ప్రసాద్,పర్ష వెంకటరమణలు పాల్గొనడం జరిగింది.

## ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

**- మండల పరిషత్ అధికారి మహబూబ్**

**సూర్య,బీర్కూర్**



బీర్కూరు మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సోమవారం మండల పరిషత్ అధికారి మెహబూబ్ సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మండలంలో మంజూరైనటువంటి అన్ని ఇండ్లను వేగవంతంగా నిర్మాణం సాగేటట్టు చర్యలు తీసుకోవాలని, మంజూరైనటువంటి అన్ని ఇండ్లకు ముగ్గులు వేసి ఇండ్ల నిర్మాణం ప్రారంభించే విధంగా ఇందిరమ్మ కమిటీ సభ్యులతో చర్చించాలని తెలిపారు. బేస్మెంట్ లేవల్ పూర్తిచేసిన ఇండ్లను ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో గృహప్రవేశానికి సిద్ధం చేయాలని ఆయన తెలిపారు. పంచాయతీకి సంబంధించి 100% పన్నులు వసూలు చేయాలని ఆయన తెలిపారు. సమావేశంలో కార్యదర్శులు గంగారం, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

## పోలీసు సిబ్బందికి ఉలెన్ జాకెట్స్ లు , హవర్ సాక్సులు లు ప్రధానం చేసిన పోలీసు కమిషనర్..

**సూర్య ఇందూర్**

చలికాలంలో విధుల నిర్వహణ కష్టమవుతున్నదన్న ముందు జాగ్రత్తలో భాగంగా నేడు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య నిజామాబాదులోనీ ఎ.ఆర్ /సివిల్ పోలీస్ సిబ్బందికి ఉలెన్ జాకెట్స్, హావర్ సాక్స్ లు ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ చలికాలం సమీపిస్తున్న సందర్భంగా ప్రతి ఒక్కరు ఈ ఉలెన్ జాకెట్స్ లు సద్వినియోగం చేసుకోవాలని , విధి నిర్వ హణలో కూడా క్యారీ చేసి అవసరనిమిత్తం ఉపయోగించుకోవాలని తెలియజేశారు. ఈ సందర్భంగా రిజర్వ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ , స్పెషల్ బ్రాంచ్ సబ్-ఇన్స్పెక్టర్ సంతోష్ రెడ్డి , RSI లు నిషిత్ , సుమన్ తదితరులు కలరు




## మాజీ వార్డు సభ్యురాలు మృతి

**సూర్య- నవీపేట్**

తాజా మాజీ వార్డు సభ్యురాలు అనారోగ్యంతో మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తుల వివరాల ప్రకారం. మండల కేంద్రానికి చెందిన మేజర్ గ్రామపంచాయతీ 9వ వార్డు తాజా మాజీ సభ్యురాలుగా విధులు నిర్వహించిన వసీమా సుల్తానా సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. సంవత్సరం నుంచి అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆరోగ్యం విషమించి మృతి చెందారని తెలిపారు. 8 లక్షల వరకు ఆసుపత్రిలో ఖర్చు చేసిన ఆరోగ్యం కుదుటపడకపోవడంతో కుటుంబ సభ్యులు దుఃఖ సాగరంలో మునిగిపోయారు. వార్డు సభ్యురాలుగా 9 వ వార్డులో సేవలందించి ప్రజల మన్ననలు పొందిన వసీమా సుల్తానా మృతి పట్ల గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు సంతాపం వ్యక్తం చేశారు.

# మక్కల కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలి

## - అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకులు ఆకుల పాపయ్య డిమాండ

## - మార్క్ ఫైడ్ జిల్లా డిఎం అధికారికి వినతి పత్రం

**సూర్య ఇందూర్:**

జిల్లాలో మక్కల సీజన్ ప్రారంభమై సుమారు 20 రోజులు అయినప్పటికిని మక్కల కొనుగోలు కేంద్రాలను ఇది వరకు ఏర్పాటు చేయకపోవడం వల్ల రైతులు చాలా నష్టపోతున్నార నీ అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకులు ఆకుల పాపయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిజామాబాద్ కేంద్రంలోని మార్కు ఫైడ్ జిల్లా డిఎం కి అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మక్కల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ప్రభుత్వం మక్కలకు కనీసం మద్దతు ధర 2400 ప్రకటించినప్పటికిని రైతుల నుండి వ్యాపారస్తులు తక్కువ ధరలకు కొనడం వల్ల ఆరుగాలం కష్టపడిన రైతన్నలకు తీవ్ర నష్టం జరుగుతుందని ఆకుల పాపయ్య ఆవేదన వ్యక్తం చేశారు.కావున నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవడానికి మన జిల్లాకు 100 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వము తక్షణమే కేటాయించాలని మేము డిమాండ్ చేస్తున్నాం.ప్రభుత్వం 100 కోట్లు కేటాయిస్తే నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవడానికి ఉపయోగపడుతుందని ప్రభుత్వాన్ని కోరుతున్నాం.ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దేశెట్టి సాయిరెడ్డి ఏఐకేఎంఐ జిల్లా ఉపాధ్యక్షులు బోరిగాం సాయిలు, జిల్లా నాయకులు నందిపేట దేవన్న, రాపాని గంగాధర్, మోహన్, తదితరులు పాల్గొన్నారు




### కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి

## డాక్టర్ ముత్తారెడ్డి రాజారెడ్డి దరఖాస్తు

**సూర్య బాన్సువాడ**



కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏఐసీసీ అబ్జర్వర్, కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్‌గా రాజ్‌పాల్ కరోలని పార్టీ అధిష్టానం నియమించింది.ఈ సందర్భంగా బాన్సువాడ నియో జకవర్గం వర్ని మండలం కూనిపూర్ గ్రామానికి చెందిన పీసీసీ డెలిగే ట్ డాక్టర్ ముత్తారెడ్డి రాజారెడ్డి కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి దరఖాస్తు సమర్పించారు.ఎన్న డూ లేని విధంగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం జిల్లాధ్యక్ష పదవికి దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని కల్పించడం గమనార్హం. 2001 నుండి పార్టీలో చురుకైన కార్యకర్తగా ఉన్న డాక్టర్ రాజారెడ్డి,ఎన్నో ఇబ్బందులు ఎదురైనా పార్టీకి కట్టుబడి 24 సంవత్సరాలుగా కాంగ్రెస్ జెండా కింద పనిచేస్తున్నారు. 2001లో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షునిగా రాజ కీయ జీవితం ప్రారంభించిన ఆయన 2006లో తెలంగాణ యూనివర్సిటీ ఎన్ఎస్‌యూఐ మొట్టమొద టి అధ్యక్షుడిగా, 2012లో బాన్సువాడ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా, 2015లో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. సికింద్రాబాద్,మెదక్ పార్ల మెంట్ యూత్ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ గా ఐదు సంవత్సరాలు సేవలందించారు. ప్రస్తుతం పీసీసీ డెలిగేట్‌గా కొనసాగుతున్న డాక్టర్ రాజారెడ్డి,దశాబ్దకాలంగా యూత్ కాంగ్రెస్‌లో పనిచేసి పార్టీ బలో పేతానికి విశేష కృషిచేశారు.తెలంగాణ యూని వర్సిటీ నుండి గవర్నర్ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా అందు కున్నారు.పార్టీ పట్ల ఆయన నిబద్ధత,క్రమశిక్షణ,దీర్ఘ కాలసేవల నేపథ్యంలో కాంగ్రెస్ కార్యకర్తలు ఆయన అభ్యర్థిత్వా న్ని హర్షిస్తూ అభినందనలు తెలియజేశారు.

## అక్రమ నిర్మాణాన్ని తొలగించాలని కలెక్టర్‌కు ఫిర్యాదు

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్ర శివారులో దక్షిణ కాశీగా పిలవబడే శ్రీసిద్ధి రామేశ్వర ఆలయ వెనుక ప్రాంతంలో వ్యవసాయ క్షేత్రంలో ఓ వ్యక్తి అక్రమంగా, సరైన అనుమతులు లేకుండా రిసార్ట్ నిర్మాణం చేపట్టాడని, పట్టణానికి చెందిన పెర్ముల భూపాల్ ఫిర్యాదు చేశారు. నాలా కన్వర్ట్ కాకుండానే నిర్మాణ పనులు చేపట్టాడని, ఈ విషయంపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడంతో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో నిర్మాణాన్ని అడ్డుకోవాలని ఫిర్యాదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

## మొక్కజొన్న పంట కొనుగోలు కేంద్రల ఏర్పాటుకు సన్నాహాలు

**సూర్య వేల్పూర్**

వేల్పూర్ మండలంలోని మొక్కజొన్న పంటను కొనుగోలు చేయడానికి కొను గోలు కేంద్రాలు ఏర్పాటుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నట్లుగా ప్రాథమిక సమాచారం. అయితే మొక్కజొన్న పంట వర్షాల కారణంగా దెబ్బతిన్న ప్పటికిని మిగతా రైతులు తమ పంటను అమ్ముకోవడానికి గిట్టుబాటు లేని ధరకు దళారులకు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ కొనుగోలు కేంద్రాలను మొదటి నుంచే ఏర్పాటు చేసినట్లయితే రైతులకు లాభం చేరు కునే విధంగా ఉండేది. కొనుగోలు కేంద్రాలను ప్రస్తుతం ఏర్పాటు చేయ డానికి ప్రయత్నాలు చేస్తున్నట్టుగా తెలుస్తుంది.వేల్పూర్ ,పచ్చలనాడుకూడ పడగల్ తదితర సొసైటీ కేంద్రాలలో ఏర్పాటు చేస్తున్నట్లుగా తెలుస్తుంది. అయితే దీని కొరకు రైతులు ఆయా సొసైటీ కార్యదర్శులను సంప్రదిం చాలని సూచనలు చేసినట్లుగా సమాచారం. ఈ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు మొదట్లోనే చేసినట్లయితే రైతులకులాభదాయకంగా ఉండేదని పలువురుఅభిప్రాయపడుతున్నారు.

### ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమం

## ఘనంగా నిర్వహించిన కంజర పాఠశాల

**సూర్య మోపాల్:**




మోపాల్ మండలం కంజర నిజామాబాద్ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో సోమవారం పీఎంశ్రీలో భాగంగా ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ అనే కార్యక్రమం ఘనంగా నిర్వహిం చడం జరిగింది. ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్‌లో పీఎంశ్రీ నుండి తెలంగాణ కు పాట్నర్ స్టేట్ హర్యానాను ఎంపిక చేసిన సందర్భంగా ఆ రాష్ట్ర విశేషాలపై విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించడం జరిగింది. ప్రిన్సిపాల్ విజయలలిత ఏక్ భారత్ శ్రేష్టభారత్ లో హర్యానా రాష్ట్ర సంస్కృతి సంప్రదాయాలను, ఆ రాష్ట్ర గొప్పదనాన్ని విద్యార్థులకు వివరిస్తూ అందుకు ప్రేరణగా పోటీలలో గెలుపొందిన విద్యార్థులను బహుమతులు అందివ్వడం జరిగింది. పిమ్మట విద్యార్థినుల అందమైన నృత్య రూపాలతో పాఠశాల ప్రాంగణం కళ కళలాడింది. ఈ ఉత్సవంలో విద్యార్థులు ,ఉపాధ్యాయులు చురుకుగా భాగం పంచుకుని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి పి రూపాని, జె వి పి సునీత, సీనియర్ పీ డి ఉదయశీల ,అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## నిత్య సాయి చారిటేబుల్ ట్రస్ట్ హాస్పిటల్‌ని ప్రారంభించిన ఎంపీ అరవింద్..

**సూర్య ఇందూర్: 25**



కోపంపల్లి గుడ్ల పోచమ్మ రోడ్ లో నూతనంగా నిర్మించబడిన ఏపీ హాస్పి టల్స్ గ్రూప్‌కీ చెందిన నిత్య సాయి చారిటేబుల్ ట్రస్ట్ హాస్పిటల్‌ని సోమవారం నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ప్రారంభించారు. మెట్పల్లి చెందిన ప్రముఖ వైద్య నిపుణుడు డాక్టర్ చిట్నేని రాఘవేందర్ ట్రస్ట్ చైర్మన్ నూతనంగా హాస్పిటల్స్ ని ప్రారంభించడం జరిగింది.. ముఖ్యంగా నిత్య సాయి చారిటబుల్ ట్రస్ట్ గత 23 సంవత్సరాలుగా ప్రజలకు వివిధ సేవలను అందిస్తుంది. ఈ కార్యక్రమంలో నిజాంబాద్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు..




## ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయం

**సూర్య- బిక్కనూర్**



జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యే ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజార్టీ తో విజయం సాధించడం ఖాయమని, టిపిసిసి జనరల్ సెక్రెటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. సోమవారం జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ అభ్యర్థి టిపిసిసి జనరల్ సెక్రెటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. నియోజకవర్గంలో తనకు మద్దతుగా ప్రచారాన్ని నిర్వహిం చాలని కోరారు. ఈ సందర్భంగా బద్దం ఇంద్రకరణ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా పాలనలో భాగంగా చేపట్టిన అభివృద్ధి పనులను చూసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపిస్తారని దీమా వ్యక్తం చేశారు

## వేల్పూర్‌లో ఫార్మర్ ఫీల్డ్ స్కూల్ కార్యక్రమం

**సూర్య వేల్పూర్**




వేల్పూర్ మండల కేంద్రంలోని సుస్థిర వ్యవసాయ కేంద్రం వారు సూచిం చిన విధంగా రైతులు పండించిన పంటను ఫార్మర్ ఫీల్డ్ కార్యక్రమం నిర్వ హించి తద్వారా పండించిన పంటలను పరిశీలించడం జరిగింది. ఇందులో భాగంగా రైతుల పండించిన నవారా, రత్నషోడి, పాతర, బై రోడ్లు, కుల్కార్ ,వంటి దేశ వరి వంగడాలను సేంద్రీయ పద్ధతిలో శ్రీవరీ సాగు విధానం లో పండించడం జరిగింది. ఈ పంటల వలన వాటి వల్ల కలిగే లాభాలు మరియు సాగు తీరు గురించి రైతులు తెలుసుకోవడం జరిగింది ప్రధాన అంశంగా సేంద్రియ వ్యవసాయము శ్రీవారు సాగు విధానం ఈ పద్ధతుల వల్ల కలిగే లాభాలను సాగు విధానాలను రైతులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆగ్రోనామిస్ట్ శివ సాయి కృష్ణ వెంకటేష్ సిఆర్పిలు చింత శ్రీనివాస్ మహేందర్ రవి వెస్లీ రైతులు ప్రవీణ్ నరేష్ తదితరుల రైతులు ఉన్నారు.

## చేపల వేట కోసం వెళ్లి మత్స్య కార్మికుడు మృతి

**- ఎస్సై బొజ్జ మహేష్**


**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండలంలోని మల్కాపూర్ గ్రామానికి చెందిన కొండ సాయవ్వ, ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం, తన భర్త కొండ సంగయ్య (52) రోజూ మాదిరిగా ఆదివారం రోజు కూడా తన గ్రామ శివారులోని నిజాం సాగర్ బ్యాక్ వాటర్‌లో చేపలు పట్టేందుకు వెళ్లి కనిపించకుండా పోయాడని, మధ్యాహ్నం 1:30 గంటలకు చేపలు పట్టడానికి వెళ్లిన కొందరు వ్యక్తులు ఆయన తెప్ప మాత్రమే నీటిలో కనిపించిందని తెలిపారు.ఫిర్యాది కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు , గ్రామస్తులు కొండ పోచయ్య, కటికల బాలాజీ, వేముల సాయిబాబు, కొండ మహేష్ కలిసి సాయంత్రం వరకు ఆయనను వెతికారు. సాయంత్రం 5 గంటలకు కొండ సంగయ్య మృతదేహం నీటిలో కాళ్లకు నాచు చుట్టుకొని కనబడింది. తన భర్త తెప్ప నుంచి ప్రమాదవశాత్తు నీటిలో పడి, కాళ్లకి నాచు చుట్టుకొని మృతి చెందినట్టు ఫిర్యాదుఇవ్వగా పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## జిగేల్ మన్న బంగారం!!

**సూర్య కామారెడ్డి టౌన్**




ఇంతింతై వటుడు ఇంతై అన్నట్టు... రోజు రోజుకు పిసరు పిసరు కూడా జమ కట్ట లేని పరిస్థితి వచ్చిన సమయాన, సాధారణ జనం పరిస్థితి ఏంటి రేపు భవిష్యత్తులో కొందామన్న కొనలేని చూద్దామన్న కంటికి కనిపించని పరిస్థితి దాపురించిన పరిస్థితుల్లో రోజురోజుకు బంగారం పెరుగుతుంది, రోజుకో తీరుల చెప్పలేని పరిస్థితుల్లో ఒక్కరోజు కండ్లకు ఓ రకంగా మారుసటి రోజు ఓ రకంగా !నిన్నటి రోజున అనగా సోమవారం రోజున ఒక లక్ష్య ముపై వేల 500 కు ఎగబాకిన పసిడి ధర. పసిడి అభిమానులు సాధారణ జనం బంగారం కొనుగోలుదారులు వ్యాపారులు నెత్తి పట్టుకోవడం తప్ప, ముక్కు మీదవ వేలేసుకుంటున్నారు, మధ్యతరగతి ప్రజలు అటు బంగారం ఇటు వెండి కొనలేని పరిస్థితితో పాటు ,ఏమీ చేయలేని దుస్థితి నెలకొంది.

# పరిహారం చెల్లిస్తే మంత్రి పదవి ఇప్పిస్తాం..

## మహాధర్నాలో ఎమ్మెల్యేకు రైతుల బంపర్ ఆఫర్..

**సూర్య- నవీపేట్**




ఇటీవల ఎగువ ప్రాంతంలో కురిసిన భారీ వర్షాలకు గోదావరి నది వరద ఉధృతికి పరివాహక ప్రాంతాలైన కోస్లి, మిట్టాపూర్, యంచ, అల్జాపూర్, నందిగాం, బినోల, నిజాంపూర్, తుంగిని, నాళేశ్వర్ గ్రామాలలో పంట పొలాలు నీట మునిగి రైతులకు తీరని నష్టం చేకూరింది. సోమవారం పరివాహక ప్రాంత ముంపు బాధితులు యంచ గ్రామంలో నిజామాబాద్, బాసర రహదారిపై రాస్తారోకో నిర్వహించి మహాధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ ధర్నా కార్యక్రమంలో రైతులతో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని రహదారిపై బైఠాయించి ముంపు బాధితులకు మద్దతుగా నిలిచారు. ప్రజా సమస్యలను పట్టించుకోకుండా మంత్రి పదవి కోసమే పాకులాడుతున్న ముఖ్యమంత్రి సన్నీతుడైన స్థానిక ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లిస్తే రైతులందరం కలిసి నీకు కావలసిన మంత్రి పదవి ఇప్పిస్తామని స్థానిక ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి బంపర్ ఆఫర్ ఇచ్చారు. 9 తీర ప్రాంత గ్రామాల నుండి సుమారు 300 మంది రైతులు స్వచ్ఛందంగా మహాధర్నాలో పాల్గొన్నారు. 5 వేల ఎకరాలలో పంట ముంపుకు గురైందని ప్రభుత్వం వెంటనే స్పందించి ఎకరానికి 50 వేల రూపాయల చొప్పున పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఎస్సై తిరుపతి ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు మధ్య కొనసాగిన మహాధర్నా వద్దకు స్థానిక తహసిల్దార్ వెంకటరమణ, మండల వ్యవసాయ అధికారి నవీన్ కుమార్ చేరుకొని అధికారికంగా 18 వందల నుంచి 2 వేల ఎకరాలలో పంట నష్టం వాటిలిందని. పూర్తి వివరాలను ప్రభుత్వానికి అందజేశామని రైతులకు తెలిపారు. మహాధర్నా విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి నష్టపరిహారం అందే విధంగా చర్యలు తీసుకుంటామని తాహాసిల్దార్ తెలిపారు. సమస్యను 10 రోజులలోపు పరిష్కరించకపోతే తీర ప్రాంత రైతులందరం కలిసి కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించి మహాధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ. వేల ఎకరాలలో పంట ముంపుకు గురై రైతులు తీవ్రంగా నష్టపోతే ప్రభుత్వం ఇప్పటికి స్పందించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా స్పందించి ఎకరానికి 50 వేల చొప్పున నష్టపరిహారం అందజేయాలని ప్రభుత్వాన్ని కోరినారు. అధి కార పార్టీకి, ప్రతిపక్ష పార్టీలకు ఎన్ని కలప్పుడే గుర్తొచ్చే అన్నదాతలు ఇప్పుడు గుర్తు రావడం లేదా అని రాజకీయ పార్టీల నాయకులను నిలదీశారు. రైతులు నన్న అవస్థలు పడుతుంటే కేంద్ర ప్రభుత్వం గానీ, ఎంపీ అరవింద్ గానీ ఎందుకు పట్టించుకోవడంలేదని నిలదీశారు. ముంపు బాధితుల పక్షాన నిలువకపోతే గ్రామా ల్లో తిరుగనివ్వమని హెచ్చరించారు. ముఖ్య మంత్రికి సన్నితుడైన ఎమ్మెల్యే సొంత మండలంలో రైతుల పంటలు ముంపుకు గురై అవస్థలు పడుతుంటే మంత్రి పదవి కోసం పాకులాడు తున్నాడని ఎద్దేవ చేశారు. మీరు తలుచుకుంటే ముఖ్యమంత్రి ద్వారా నష్టపరిహారం అందించలేరా అని నిలదీశారు. రైతులకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటే మంత్రి పదవి ఇప్పిస్తామని సూచించారు. ప్రతిపక్ష పార్టీల సహకారంతో ముంపు బాధితులకు పరిహారం అందే వరకు స్థానిక ఎమ్మెల్యే పై ఒత్తిడి తెచ్చే విధంగా కార్యక్రమాలను రూపొందిస్తామని అన్నారు. ఈ భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు ద్యాగ సరిన్, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు నర్సింగ్ రావు, సొసైటీ చైర్మన్ శైలేష్ కుమార్, మగ్గరి హన్మండ్లు, పిల్లి శ్రీకాంత్, ప్రవీణ్ కుమార్, సంజీవ్, లాలు తదితరులు పాల్గొన్నారు.

## రక్తహీనత..పిల్లల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు వహించాలి

**.... సిడిపిఓ పద్మజ**

**సూర్య రెంజల్**




పిల్లల ఆరోగ్యం పట్ల ,కిశోర బాలికలలో రక్తహీనత లోపం లేకుండా జాగ్రత్తలు వహించాలని సిడిపిఓ పద్మజా సూచించారు. సోమవారం రెంజల్ మండల కేంద్రంలోని రైతు వేదికలో బోధన్ సెక్టార్ పరిధిలోని ఎడపల్లి, రెంజల్, జానకంపేట్ ఆధ్వర్యంలో పోషణ మాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆరు నెలల చిన్నారులకు అన్నప్రాసన, గర్భిణీలకు శ్రీమంతాలు కార్యక్రమాన్ని చేపట్టారు. సందర్భంగా మాట్లాడుతూ.... కిశోర బాలికలలో రక్తహీనతలు రాకుండా చూడాలని, చిన్నారుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, ఎస్ఏఎం మరియు ఎంఏఎం పై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. గర్భిణీలు తన ఆరోగ్యం పట్ల జాగ్రత్త ఉంటూ, రక్త పరీక్షలను చేయించుకోవాలని, బిడ్డ పుట్టిన రెండు సంవత్సరాల వరకు జాగ్రత్తగా ఉంటూ, 1000 డేస్ గోల్డెన్ డేస్‌గా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కమలాకర్, రెంజల్, ఎడపల్లి సూపర్వైజర్లు సౌజన్య, సావిత్రి, పోషణ అభియాన్ కోఆర్డినేటర్ సురేష్, ఆరోగ్య సిబ్బంది అంగన్వాడీ కార్యకర్తలు గర్భిణీ, బాలింతలు, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

## బీసీ వ్యతిరేక పార్టీ బిజెపి

**సూర్య- నవీపేట్**



బీసీ వ్యతిరేక బిజెపి కి తగిన బుద్ధి చెప్పాలని ప్రజా సంఘాల ఐక్యవేదిక మండల కన్వీనర్ నాయక్ వాడి శ్రీనివాస్ అన్నారు. ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గల ఎస్ఆర్ గార్డెన్ లో సోమవారం రైతు సంఘ అధ్యక్షులు దేవేందర్ సింగ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన నాయక్ వాడి శ్రీనివాస్ మాట్లాడుతూ. బీసీలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న బిజెపి పార్టీకి బుద్ధి చెప్పాలని, 42 శాతం రిజర్వేషన్ ను అడ్డుకుంటున్నది నరేంద్ర మోడీ ప్రభుత్వమేనని అన్నారు. శాసనసభలో అన్ని పార్టీలు ఆమోదించిన బిల్లును గవర్నర్ ఆమోదం తెలపకుండా రాష్ట్రపతి దగ్గరికి పంపడంతో బీసీల నోటికాడి కూడును లాక్కున్నట్లు అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లపై స్పష్టత ఇవ్వాలని లేకపోతే స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి బుద్ధి చెబుతామని హెచ్చరించారు. బీసీ రిజర్వేషన్లు కోర్టుల పేరుతో కాలయాపన చేస్తున్నారని అన్నారు. బిజెపి ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఓడ్డెన్న, వసంత్, రమాదేవి, ఆవాజ్ తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలకు అమ్మ ఒడి వైద్య సేవలు వరం లాంటిది

**-జిల్లా ప్రోగ్రాం అధికారి యామీని**

**సూర్య లింగంపేట్**



గర్భిణీ స్త్రీలకు అమ్మ ఒడి వైద్య సేవలు వరం లాంటిదని జిల్లా ప్రోగ్రాం అధికారి యామీని అన్నారు.సోమవారం ఆమె లింగంపేట్ మండల కేంద్రంలోని ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆరోగ్య కేంద్రంలో వైద్యురాలు హిమబిందు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అమ్మ ఒడి కార్యక్రమంతో గర్భిణీ స్త్రీలకు ఇస్తున్న వైద్య సేవలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి గర్భిణి ఒకటి,రెండు చెకప్ లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించుకోవాలని మూడు,నాలుగు చెకప్ లు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లాలి అన్నారు. ప్రతి గర్భిణి ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవం చేయించాలని కుటుంబీకులకు సూచించారు. ఆరోగ్య కేంద్రంలో నార్మల్ డెలివరీ పెంచాలని సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా మాస్ మీడియా వేణు గోపాల్,వైద్యాధికారి హిమబిందు,సిహెచ్ఓ రమేష్,పర్యవేక్షకులు,ఫరీదా,చంద్రకళ,యాదగిరి, ల్యాబ్ టెక్నీషియన్ సుభాష్,ఫార్మాసిస్ట్ ప్రదీప్, వైద్య సిబ్బంది రాజమణి, రాజేశ్వరి,పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ

**సూర్య మోర్తాడ్**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు సోమవారం ఎంపీడీవో తిరుమల చేతుల మీదుగా భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. మోర్తాడ్ మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి ఆలయ సమీపంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. అనంతరం ఎంపీడీవో తిరుమల మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదవారి ఇంటి కలను సాకారం చేయడం కోసం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పకడ్బందీగా నిర్వహిస్తుందని ఆమె అన్నారు. ఇళ్ల నిర్మాణం కోసం భూమి పూజ అధికారుల చేతుల మీదుగా జరగడంతో లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ కుమార్ కు ప్రత్యేకంగా లబ్ధిదారులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి సైఫుద్దీన్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పుప్పాల అశోక్ తో పాటు నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచంలో ఎవరు దొంగలించనిది విజ్ఞానం ఒక్కటే

**సూర్య కామారెడ్డి టౌన్**



ఒక మారుమూల పల్లెటూరు తండాల మధ్య జిల్లా సరిహద్దులు ఒక చిన్న గ్రామం అందులో పోస్టల్ డిపార్ట్మెంట్ వాళ్లు ఒకే స్కూల్ నుండి పోస్టల్ డిపార్ట్మెంటు స్కాలర్షిప్ కింద 15 మంది విద్యార్థుల స్కూలు నుండి అప్లై చేసి పరీక్ష రాయాలని ఆలోచన వచ్చినందుకే పోస్టల్ అధికారులు ఎంతో ఆనందంతో ఆ ఊరిని సందర్శించి వారిని ఎంకరేజ్ చేయాలని ఒక ఆలోచనతో సంద ర్శించి ప్రతి విద్యార్థికి ఒక పరీక్ష పాడు మరియు పెన్ను బహుమానంగా ఆ స్కూలు ప్రధానోపాధ్యాయులు రాజేశ్వర్ రెడ్డి సారు ఆధ్వర్యంలో గ్రామస్తుల సమక్షంలో ఆ యొక్క చిన్నారులకు ప్రతి ఒక్కరికి పరీక్ష రాసిన వారికి అందించడం జరిగింది. వివరాల్లోకి వెళ్తే కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం లచ్చపేట గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో కామారెడ్డి జిల్లాలో మొత్తం 16 మంది




విద్యార్థులు పరీక్ష రాయగా అందులో 15 మంది హాజరయ్యారు, ఈ సమయంలో ఆ యొక్క గ్రామస్తులు పాఠశాల సిబ్బంది మరియు ప్రధానోపాధ్యాయులు లక్కిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో తపాలా ముఖ్య అధికారిని శాలువాతో సత్కరించి వారికి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో నర్సింహులు రాజు స్వామి శ్రీనివాస్ వెంకటేష్. తదితరులు పాల్గొన్నారు.

## అందుబాటులో లేని వెటర్నరీ అధికారులు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి పార్టీ రైతులం పట్టణంలోని పశువుల ఆసుపత్రికి వెళ్తే అందుబాటులో లేని ఆసుపత్రి సిబ్బంది ఎవరు కూడా అందుబాటులో లేకపోవడంతో మరుసటి రోజు కూడా వెళ్తే తాళం వేసి ఉంది ఇక్కడున్నవారు రెస్పాండ్ కావడం లేదు ఆపదలో వస్తే కూడా మాకు న్యాయం జరగలేదు వెంటనే అధికారులపై చర్యలు తీసుకోవాలని మేము నిరసన చేపట్టినమని స్థానిక రైతులు తెలిపారు.

## విధుల్లో చేరిన వైద్యాధికారి హిమబిందు

**సూర్య, లింగంపేట్**



లింగంపేట్ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి హిమబిందు సోమవారం విధుల్లో చేరారు.ప్రసూతి సెలవులో ఉన్న ఆమె విధుల్లో చేరి అమ్మ ఒడి కార్యక్రమంలో పాల్గొని గర్భిణీలకు వైద్య సేవలు అందించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రంలో ప్రతి సోమవారం నిర్వహించే అమ్మ ఒడి కార్యక్రమాన్ని గర్భిణీలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.అనంతరం వారికి పలు సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డి వైన్స్‌లో 15 వేల రూపాయల నగదు చోరీ

**కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఎస్ఐ బొజ్జ మహేష్**

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని త్రిశూల్ వైన్స్ నడిపే మహేందర్ గౌడ్ ఈనెల 12న రోజు మాదిరిగానే ఉదయం వైన్స్ షాప్ తీసి రాత్రి షాపును మూసివేసి ఇంటికి తిరిగి ఉదయం షాప్ తీసి చూడగా షాపులో వస్తువులు చిందరవందరగా పడి ఉండి షాప్ లోనే క్యాష్ కౌంటర్లో లోని డబ్బులు సుమారు 15 వేల నగదు దొంగిలించబడి ఉన్నాయని మహేందర్ గౌడ్ స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసి సీసీ కెమెరాల ఆధారంగా దర్యాప్తు కొనసాగిస్తున్నామని ఎస్సై బోజ్జా మహేష్ తెలిపారు

# ఆర్జీ కోల్ మైన్ ప్రాజెక్టు పనులపై దృష్టి సారించండి

**-త్వరితగతిన పనులు పూర్తి చేయాలి -డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్) కొప్పుల వెంకటేశ్వర్లు**

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగుండం కోల్ మైన్ ప్రాజెక్టు పనులపై దృష్టి సారించి త్వరితగతిన పూర్తి చేయాలని డైరెక్టర్(ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్) కొప్పుల వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం జి.ఎం కార్యాలయం నందు రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు తో పాటు సంబంధిత అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆర్జీ కోల్ మైన్ ప్రాజెక్టు పురోగతి పనులు, ఓసీపీ-2 ఉపరితల గని పురోగతి పనులు, సి-5 ఓబి (మట్టి వెలికితీత) పై డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్) కొప్పుల వెంకటేశ్వర్లు చర్చించి, దిశానిర్దేశం చేసి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామగుండం కోల్ మైన్ ప్రాజెక్టు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, అందుకు కావలసిన ప్రణాళికలను రూపొందించుకోవాలని, అలాగే ఓసీపీ-2 ఉపరితల గని పురోగతి పనులు త్వరగా పూర్తి




చేయాలని, నిర్దేశించిన ఓ.బి (మట్టి వెలికితీత), బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించే దిశగా ఎప్పటికప్పుడు కార్యాచరణ సిద్ధం చేసుకుంటూ ముందుకెళ్లాలన్నారు. ప్రస్తుతం మార్కెట్ లో ఉన్న పరిస్థితుల పట్ల ఉద్యోగులకు అవగాహన కల్పిస్తూ లక్ష్యాలను సాధించే దిశగా కృషి చేయాలన్నారు. భద్రత తో కూడిన ఉత్పత్తి, రవాణా సాధించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం ముగియడానికి ఇంకా 6 నెలల సమయం ఉందని, ఏరియాకు నిర్దేశించిన లక్ష్యాలను సాధిస్తూ, ఉద్యోగులందరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించాలని కోరారు. అనంతరం అడ్రియాల లాంగ్ వాల్ గనిని సందర్శించి నడుస్తున్న పనుల వివరాలను తెలుసుకున్నారు. ఈ సమావేశంలో రెస్క్యూ జీఎం కాంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఏరియా ఇంజనీర్లు వై.వి.శేఖర్ బాబు, కె. యాదయ్య, ఎస్వోటు జిఎంలు ఎం.రామ్మోహన్, బండి సత్య నారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్ లు చిట్టా వెంకటరమణ, జంగేటి రాజశేఖర్, పర్యావరణ అధికారి పార్థిరెడ్డి రాజారెడ్డి, ఎస్టేట్స్ అధికారి కనవేన ఐలయ్య, ప్రాజెక్ట్ ఇంజనీర్లు ఉదయ్ భాస్కర్, ఎంవిఎన్ఏ చంద్రశేఖర్, రఘురామ్, మేనేజర్లు రావుల పాపయ్య, కె.వి.రామారావు, సుధాకర్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ ఎండి.షబ్బిరుద్దీన్, ఇతర అధికారులు, సి-5 ఇంచార్జి అధికారి సారధి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




## అంగన్‌వాడీ సిబ్బందికి మెమో జారీ

**సూర్య కమ్మర్ పల్లి**

సూర్య ఎఫెక్ట్

అంగన్వాడీ కి సంబంధించిన గుడ్లు లబ్ధిదారులు కానటువంటి వారికి ఇచ్చినటువంటి అంగన్‌వాడీ కార్యకర్తకు మెమో జారీ చేసినట్లు సిడిపిఓ స్వర్ణలత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సూర్య దినపత్రికలో "అంగట్లో అంగన్వాడి కోడిగుడ్లు" కథనంలో కమ్మర్ పల్లి మండల కేంద్రంలో ఓ కిరణ దుకాణంలో అంగన్వాడి కోడిగుడ్లు విక్రయిస్తున్నారని, విక్రయించిన 10 గుడ్లు కుళ్లిపోయాయి. వచ్చినటువంటి కథనానికి అధికారులు స్పందించారు. కమ్మర్ పల్లి సెంటర్ కోడ్ గల నెంబర్ 1803168 అంగన్వాడి కేంద్రాన్ని సిడిపిఓ స్వర్ణలత, ఏసిడిపిఓ జ్ఞానేశ్వరి, సూపర్వైజర్లు గంగాహంస తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలో భాగంగా లబ్ధిదారులకు కానటువంటి వారికి అంగన్వాడి కార్యకర్త గుడ్లను ఇచ్చినట్లు నిర్ధారించారు. ఈ మేరకు అంగన్వాడి కార్యకర్తకు మెమో జారీ చేశామని తెలిపారు.

## రోడ్డు భద్రత... మనందరి బాధ్యత...

**జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర.**

**- రోడ్లపై పంటలను ఆరబెట్టకండి ....ప్రాణాలను హరించకండి.**

**సూర్య కామారెడ్డి టౌన్**



జిల్లాలో పంటలు కోతకు వచ్చిన సందర్భంలో కోత కోసి పంటను రోడ్డుకు ఇరువైపులా ఆరబెట్టడం ఎండకు ఎండబెట్టి వాహనదారులకు రహదారి నుండి వచ్చే పోయే వారికి ఇబ్బంది కలగజేస్తూ ప్రాణాలను ఆరించడమే కాకుండా కొన్ని కుటుంబాలకు ఎంతో అన్యాయం జరుగుతుందని జిల్లా ఎస్పీ ఎం రాజేష్ చంద్ర చెప్పడం జరిగింది ,ఈ సంవత్సరము పంట కోతకొచ్చి పంటను తీసి రోడ్లపై ఆరబెట్టొద్దని చెప్పిన సందర్భంలో... పోయిన సంవత్సరము రోడ్లపై పంటను ఆరబెట్టి ధాన్యాన్ని ఎండకు రోడ్లకు ఇరువైపులా ఆరబెట్టి 27 మంది ప్రాణాలను హరించడం జరిగింది, కావున ఏ ఒక్కరు కూడా దీన్ని నిర్లక్ష్యం చేయవద్దని తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఏ ఒక్క రైతులు గాని పంటను రోడ్లపై ఆరపెట్టవద్దని దీనిని గమనించాలని ఇట్టి చర్యను నిర్లక్ష్యం చేసిన ఎడల తగిన చట్టపరమైన చర్యలు తీసుకోబడునని తెలియజేశారు.

## ప్రజా పాలన ప్రభుత్వంకు పాలాభిషేకం

**సూర్య - కథలాపూర్**



వేములవాడ ఆలయ అభివృద్ధికి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ప్రజా పాలన ప్రభుత్వంకు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. మండల కేంద్రంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో పాలాభిషేకం నిర్వహించి మాట్లా డుతూ దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తీర్ణ%శీ% ,అభివృద్దిలో భాగంగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సహకారంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 150 కోట్లు కేటాయించారని అన్నారు. శృంగేరి పీఠాధిపతుల సలహాలతో శాస్త్ర ప్రకారంగా అభివృద్ధి పనులు కొనసాగిస్తున్నామని ,భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రాచీనమైన భీమేశ్వర స్వామి ఆలయంలో ఆర్జిత సేవలు ఏర్పాటు చేశారని చెప్పారు. స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం ప్రభుత్వ%శీ%పై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పూండ్ర నారాయణ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అజీమ్, పి సి సి కార్యవర్గ సభ్యుడు తొట్ల అంజయ్య, చెదలు సత్య నారాయణ, బిసి సెల్ అధ్యక్షుడు అల్లకొండ లింగం గౌడ్, కల్లెడ గంగాధర్, పులి హరి ప్రసాద్, వెలిచాల సత్య నారాయణ, కట్ట శంకర్,లింగా రావ్, బజాజ్ మహేష్,దమ్మ తిరుపతి రెడ్డి, వాకిటి రాజ రెడ్డి, కారపు గంగదర్, లోక నర్శ రెడ్డి తదితరులు ఉన్నారు.

## భూ కబ్జాదారుడి నుండి రక్షించండి..

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**


తండ్రినుండి వారసత్వంగా వచ్చిన ఆస్థిని దౌర్జన్యంగా కాజెయ్యాలని చూస్తున్న వారినుండి కాపాడి తమకు న్యాయం చేయాలని బాధితులు గోడు వెళ్ళబోసుకున్నారు. ఈమేరకు పెద్దపల్లి ప్రెస్ క్లబులో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారసురాళ్ళు నాగుల విజయకుమారి, గోషిక సరోజ, గోషిక పుష్పలత మాట్లాడుతూ, పెద్దపల్లి పట్టణం రాజీవ్ నగరులో తమకుచెందిన విలువగల ఇంటితో కూడిన భూమి ఉందని, జంగం దేవేందర్ రెడ్డి అనే వ్యక్తి రాజకీయ పలుకుబడిని ఉపయోగించి తమ ఇంటినికూల్చి భూమిని ఆక్రమించుకునే ప్రయత్నం చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. తమ ఇంటిపక్కనే ఉన్న వేరే సర్వే నంబరులో భూమిని కొనుగోలు చేసిన దేవేందర్ రెడ్డి, మా ఇల్లు భూమిని సైతం అందులో కలుపుకోవడాని చూస్తున్నాడని పేర్కొన్నారు. ఇదే విషయమై మున్సిపల్, పోలీసు అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేదని, దీంతో ప్రజావాణిలో కలెక్టరుకు ఫిర్యాదు చేసినట్లు వారు వివరించారు. దళితులమనే కారణంతో తమభూమిని ఆక్రమించుకునే ప్రయత్నం చేస్తున్న జంగం దేవేందర్ రెడ్డికి అధికారులు వంతపాడుతున్నారని వారు ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమభూమిని తమకు ఇప్పించాలని కోరారు. ఈ సమావేశంలో చింతల స్వామీదాస్, బుస్స సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.




## భవిత సెంటర్లో 7 గురు చిన్నారులకు ఫిజియోథెరపీ ఉచితంగా నిర్వహించిన డాక్టర్ అరుణ్..!

**- ఐ ఈ అర్ పి దయా గారి వెంకటేశం...!**

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి భవిత సెంటర్ లో సోమవారం ఫిజియోథెరపీ సెంటర్లో 7 గురు విద్యార్థులకు ఫిజియో థెరపీ నిర్వహించినట్లు ఐ ఈ ఆర్ పి దయా గారి వెంకటేష్ తెలిపారు సోమవారం సూర్య మేజర్ న్యూస్ తో ఆయన మాట్లాడుతూ ఫిజియోథెరపీ, క్యాంపు కు 7గురు పిల్లలకు ఫిజియోథెరపీ సేవలను అందించామని తెలిపారు, భవిత సెంటర్లో డాక్టర్ అరుణ్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఫిజియోథెరపిస్ట్ ద్వారా దివ్యాంగ పిల్లలలో ఎదుగుదల వుంటుందని అన్నారు, అనంతరం తల్లిదండ్రులతో మాట్లా డుతూ భవిత సెంటర్ లో ఒక్క సంవత్సరం నుండి 18 సంవత్సరాల వరకు పిల్లలకు పెద్దలకు ప్రతి సోమవారం , గురువారం ఉచిత ఫిజియోథెరపీ క్యాంపును భవిత సెంటర్లో నిర్వహిస్తారని తెలిపారు సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత ఫిజియోథెరపీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించినారు. 7 మంది శారీరక దివ్యాంగులకు సోమవారం ఫిజియోథెరపీ చేయడం జరిగిందనీ తెలిపారు. ఎల్లారెడ్డిలో మండల పరిషత్ కార్యాలయం ప్రక్కన ఏర్పాటు చేసిన భవిత సెంటర్లో ప్రతి సోమవారం చిన్నపిల్లల నుండి 18 సంవత్సరాల యువతి యువకులకు ఫిజియోథెరపీ నిర్వహిస్తారని ఎవరైనా చుట్టుపక్కల ఉన్న గ్రామాల్లో ఉన్న అంగవైకల్యం కలిగిన వారిని ఈ భవిత సెంటర్ తీసుకువచ్చి ఉచితంగా ఫిజియోథెరపీ చేసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అరుణ్ . ఐ ఈ అర్ పి , దయా గారి వెంకటేశం సి జి వి శ్రీమతి పద్మ దివ్యంగా పిల్లలు పాల్గొన్నారు

## వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

**సూర్య మాక్లూర్**

ఆలూర్ మండలం డీకంపల్లి రామస్వామి క్యాంపులో ఐకెపి ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని సోమవారం తహసీల్దార్ రమేష్,ఎంపీడీవో గంగాధర్ ప్రారంభించారు. ఈ సందర్బంగా అధికారులు మాట్లాడుతూ రైతుల కష్టానికి తగిన న్యాయమైన ధర లభించేలా ప్రభుత్వం కృషి చేస్తోందని,వరి కొనుగోలు కేంద్రం ద్వారా రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు జరుగేలా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. అలాగే రైతులు తేమ శాతం,బస్తాల కొరత,తూకాల సమస్యలపై ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,ఐకెపి సిబ్బంది పర్యవేక్షణలో పారదర్శకంగా కొనుగోలు జరుగుతుందని తెలిపారు.రైతులు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సకాలంలో తమ ధాన్యం విక్రయించాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం ఉమా కిరణ్,పంచాయతీ కార్యదర్శి దినేష్,సీసీ రాజారమేష్,సిఏ అనిత,సమాఖ్య అధ్యక్షులు మాధురి,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో 49 మద్యం షాపుల గాను 166దరఖాస్తులు

**సూర్య కామారెడ్డి టౌన్**



జిల్లాలో సోమవారం రోజు వరకు మద్యం షాప్ ల దారాఖాస్తుల ప్రక్రియ 2025-2027 సంవత్సరానికి మద్యం దుకాణాలకు మొత్తం (166) దరఖాస్తులు రావడం జరిగింది. కామారెడ్డి స్టేషన్ ఫరిది లో మొత్తం 15వైన్ షాప్లకు గాను 45దరఖాస్తులు వచ్చాయి. దోమకొండ స్టేషన్ పరిధిలో మొత్తం8 వైన్ షాప్లకు 25దరఖాస్తులు వచ్చాయి. ఎల్లారెడ్డి స్టేషన్ పరిధిలో మొత్తం 07 వైన్ షాప్లకు 19దరఖాస్తులు వచ్చాయి. బాన్సువాడ స్టేషన్ పరిధిలో మొత్తం 09వైన్ షాప్లకు గాను 43దరఖాస్తులు వచ్చాయి. బీచుకుందా స్టేషన్ పరిధిలో మొత్తం 10వైన్ షాప్లకు గాను 34దరఖాస్తులు వచ్చాయి. ఈ రోజు వరకు కామారెడ్డి జిల్లాలో 49వైన్ షాప్ లకు 166దరఖాస్తులు వచ్చాయి. జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ హనుమంతరావు తెలియజేశారు.

## బిజెపి కేంద్రం నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేయాలి

**సూర్య వీర్నపల్లి**



ప్రభుత్వ దిష్టిబొమ్మలు దహనం చేయడం సరికాదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూత శ్రీనివాస్ అన్నారు. వీరపల్లి మండల కేంద్రంలో సోమవారం మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాజన్న ఆలయాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తుందని పేర్కొన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం నిధులు తీసుకువచ్చి రాజన్న గుడికి అభివృద్ధి చేయాలని ప్రశ్నించారు. ఏం సి చైర్మన్ రాములు నాయక్, డైరెక్టర్లు చంద్రమౌళి, నందగిరి శ్రీనివాస్, సీనియర్ నాయకులు కాంతయ్య, దినకర్, నాగరాజు,సంజీవ్, సంతోష్ నాయక్,గజం లాల్, రాజేశం,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.